వైభవంగా గోదాదేవి కల్యాణం

- పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి దంపతులు
- పెద్ద ఎత్తున హాజరైన భక్తులు
- గోవింద నామస్మరణతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం

ఎదులాబాద్ రంగనాయకస్వామి ఆలయంలో జరిగిన అమ్మవారి కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి, తదితరులు.. హాజరైన భక్తులు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 16 : ఘట్‌కేసర్ మండలం, ఎదులాబాద్‌లోని శ్రీగోదా సమేత శ్రీమన్నారు రంగనాయక స్వామి కల్యాణ వేడుకలు సోమవారం అంగరంగవైభంగా జరిగాయి. ఎదులాబాద్ గ్రామంలో స్వయంభుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా నిలిచిన శ్రీగోదాదేవి కల్యాణ వేడుకలను వందలాది మంది భక్తుల సమక్షంలో నిర్వహించారు. భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని వీక్షించి తరించారు. స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కల్పనారెడ్డి దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఆలయ ధర్మకర్తలు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి కల్యాణంలో భాగంగా వేదపండితులు విశ్వక్సేన ఆరాధన, పుణ్యహ వాచనం, రక్షాబంధన, జిలకర బెల్లం గురించి భక్తులకు వివరించారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ సురేశ్, మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు లక్ష్మణాచార్యులు, గోవిందాచార్యులు, శేషాచార్యులు, పురుషోత్తమాచార్యులు, సేనామాచార్యులు, రఘునాథ చార్యులు, వరప్రసాదాచార్యులు పాల్గొన్నారు.

లక్ష్మాపూర్ పెద్ద చెరువు సందర్శన..

లక్ష్మాపూర్ పెద్ద చెరువును పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య

శామీర్‌పేట, జనవరి 16 : మూడుచింతపల్లి మండలం, లక్ష్మాపూర్ గ్రామ పెద్ద చెరువులను మంగళవారం అడిషనల్ కలెక్టరేట్ అభిషేక్ అగస్త్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. లక్ష్మాపూర్ పెద్ద చెరువు పరిసర ప్రాంతాలు ఆహ్లాదకరంగా ఉన్నాయన్నారు. పార్కు ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. లేక్ వ్యూ పాయింట్‌ను ఏర్పాటు చేస్తే పర్యాటక ప్రాంతంగా మారే అవకాశం ఉందన్నారు. పార్కు ఏర్పాటులో భాగంగానే స్థల పరిశీలన జరిపామన్నారు. ఆయనవెంట సర్పంచ్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ వైద్యనాథ్, అధికారులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత..

రామంతాపూర్, జనవరి 16 : మధుమేహ వ్యాధితో బాధపడుతున్న నాచారం డివిజన్‌కు చెందిన ఫాతిమా నిమ్స్‌లో చికిత్స పొందుతుంది. ఆమెకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.1,50, 000 ఎల్ఓసీ పత్రాన్ని మంగళవారం నాచారం కార్పొరేటర్ శాంతి.. బాలిక తండ్రి ఖాజా మోయినొద్దీన్‌కు అందజేశారు.

ఘనంగా క్షేత్రగిరి వేంకటేశ్వరస్వామి జాతర



ఘన్‌పూర్‌లోని క్షేత్రగిరి వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, భక్తులు

మేడ్చల్ రూరల్, జనవరి 16: క్షేత్రగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మేడ్చల్ మండలం, రాజబొల్లారం గ్రామ పంచాయతీ పరిధి, ఘన్‌పూర్ గ్రామ శివారులో గల క్షేత్రగిరి గుట్టపై ఈ నెల 15న ఆలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం నిర్వహించిన జాతర ఉత్సవాల్లో స్వామివారికి విశేష పూజలు, మొక్కుబడి సేవలు, సామూహిక అర్చనలు, విశేష పుష్పాలంకరణ కార్యక్రమాలు చేపట్టారు. మేడ్చల్ మండల ప్రజలతో పాటు నియోజకవర్గ, సమీప జిల్లాల ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయగా, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సంక్రాంతి పండుగ మరుసటిరోజు కనుమనాడు నిర్వహించిన ఈ జాతర ఉత్సవాలకు ఇంటిళ్లిపాది వచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ మణికంఠ గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ, దర్శన్, వెంకటేశ్, భక్తులు పాల్గొన్నారు.

కీసరగుట్ట ఆలయ ప్రాంగణంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

కీసరకు పోటెత్తిన భక్తులు

కీసర, జనవరి 16: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. సంక్రాంతి పర్వదినం కావడం.. దానికితోడు శివుడికి ఇష్టమైన రోజు సోమవారం కావడంతో శివభక్తులు అధిక సంఖ్యలో కీసరగుట్టకు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. గర్భాలయంలో స్వామివారికి వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య తేనె, ఆవుపాలు, పంచామృతంతో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. నగర ప్రాంతాలనుంచేకాక పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. చాలామంది శివభక్తులు పోటాపోటీగా అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు నేరుగా కాశీవిశ్వేశ్వరాలయం, శ్రీ లక్ష్మీనర్సింహ స్వామివారిని, శ్రీ నాగదేవత అమ్మవార్లను దర్శించుకున్నారు. కీసరగుట్ట, పరిసర ప్రాంతాల్లో ఉన్న శివలింగాలకు పాలతో మహిళా భక్తులు అభిషేకాలను నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కీసరగుట్ట కు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయం తరపున పూర్తి ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ, ఆలయ కార్యనిర్వహణాధికారి నరేందర్ తెలిపారు.

ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి..

బహుమతులు అందుకున్న చిన్నారులతో యమునా పాఠక్, తదితరులు

నేరేడ్‌మెట్, జనవరి 16 : ఆడ పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని గ్లోబల్ ఎంజెల్స్ జై చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు యమునా పాఠక్ అన్నారు. మంగళవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గౌతంనగర్ డివిజన్ బిహారీ బస్తీలో గ్లోబల్ ఎంజెల్స్ జై చారిటబుల్ ట్రస్ట్ , లయన్స్ క్లబ్ మాతృశక్తి యాప్రాల్ సంయుక్తంగా సుమారు 70మంది చిన్నారులకు భోగిపళ్లు పోశారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబర్చిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు చీరలు పంపిణీ చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సోమ భవానీ, విజయ లక్ష్మి, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన ఎమ్మెల్యే బండారి

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి.. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట నవీన్‌గౌడ్, మహేశ్‌గౌడ్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. – రామంతాపూర్

ఆకట్టుకున్న రంగవల్లిక..

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 16 : దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో జ్యోతి అనే యువతి వేసిన రంగవల్లిక విశేషంగా ఆకర్షించింది. సంక్రాంతి రోజు.. ఈ నెల 22న అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్ఠ జరగనున్న సందర్భంగా సంక్రాంతి, సీతారాములు, అయోధ్య రామమందిరాన్ని ప్రతిబింబిస్తూ వేసిన ముగ్గు అబ్బురపరిచింది. పలువురు ఈ ముగ్గును ఫొటోతీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకున్నారు. ముగ్గు వేసిన జ్యోతి ప్రతిభను స్థానికులు ప్రశంసించారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కీసర, జనవరి 16: కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం 140 పథకాలను అమలు చేస్తుందని, వీటిని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కీసర మండలం భోగారం ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. కీసర మండలం భోగారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవా రం వికసిత్ భారత్ కార్యక్రమాన్ని ఆ గ్రామ సర్పంచ్ సుంకరి కవిత జైహింద్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించా రు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్రమోడి మధ్య తరగతి కుటుంబాల అభ్యున్నతి కోసం ఎన్నో మహత్తరమైన పథకాలను అమలు చేశారన్నా రు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల గ్యాస్, సుకన్య సమృద్ధి యోజన, ప్రధాన మంత్రి బీమా యోజన, ముద్ర రుణాలు, ఉచితంగా రేషన్ బియ్యం, రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు, ప్రధాన మంత్రి కిసాన్ సన్మాన్ నిధి యోజన, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, గర్భిణులకు పోషక ఆహారంతోపాటు ఇంకా 140 రకాల పథకాలను అమలు చేసిన ఘనత ప్రధాన మంత్రికే దక్కిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు నాగరాజు, నాయకులు గోసుల శ్రీనివాస్, రాయబంటి నాగరాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు సందీప్ గాడ్గే మృతి

కాప్రా, జనవరి 16 : కుషాయిగూడకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు సందీప్ గాడ్గే (టింకు) సోమవారం మృతిచెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్న టింకు మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ నాయకులు, ఆయన మిత్రులు, స్థానికులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్.. వాసవి శివనగర్ లోని టింకు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కలుగ చేశారు. నాగిళ్ల బాల్‌రెడ్డి, బేతాల బాలరాజు, చిందం నరసింహ, రామకృష్ణ పాల్గొన్నారు.

పీఠాధిపతులకు సత్కారం..

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 16 : శ్రీ సాయి దత్త పీఠాధిపతులు శ్రీ స్వామి శ్రీరామానంద ప్రభూజీని నాగారం శ్రీరమాసత్యనారాయణ స్వామి, శ్రీ షిర్డీసాయిబా బా ఆలయ చైర్మన్ అన్నంరాజు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. అయోధ్య శ్రీభవ్య రామమందిర ఆహ్వానం అందుకు న్న పీఠాధిపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అ న్నంరాజు లావణ్య, ఆలయ కమిటీ సభ్యులు రంగారావు, శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఆ హోటల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

కంటోన్మెంట్ దవాఖానలో చికిత్స పొందుతున్నవారిని పరామర్శిస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

మల్కాజిగిరి, జనవరి 16: ఫుడ్ పాయిజనింగ్ కారుకులైన హోటల్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. అల్వాల్ లోతుకుంటలోని గ్రిల్ హౌజ్ రెస్టారెంట్‌లో శావర్మ తిని వాంతులు, విరోచనాలతో దాదాపు 15మందికి ఫుడ్ పాయిజనింగ్ జరిగింది. అందులో నలుగురు కంటోన్మెంట్ దవాఖానలో చికిత్స పొందుతున్న వారిని మంగళవారం ఫుడ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌తో కలసి కార్పొరేటర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు హోటల్స్, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను తరచూ తనిఖీలు చేయకపోవడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. అసలు వాటికి ప్రభుత్వ లైసెన్స్‌లు ఉన్నాయా ? లేకుంటే అధికారులు ఏమి చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. గ్రిల్‌హౌజ్ రెస్టారెంట్‌లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌తో తనిఖీలు చేయిస్తామని, శాంపిల్స్‌ను పరీక్షల కోసం పంపిస్తామని అన్నారు. ఆ రెస్టారెంట్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, బాధితులకు అండగా ఉంటామన్నారు. చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జార్జి, ప్రేమ్, అరుణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

గీత(ఫైల్)

జవహర్ నగర్, జనవరి 16: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్, అరుంధతినగర్‌లో ఎర్రమంజలి గీత.. కుమారుడు, తల్లితో కలిసి నివాసముంటుంది. గత కొన్నేళ్ల కిందట భర్త ఇంటి నుంచి వెళ్లిపోయాడు. గీత డంపింగ్‌యార్డ్‌లో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఈ క్రమంలో ఈ నెల 15న ఇంటి నుంచి బయటకు వెళ్లిన గీత తిరిగి రాలేదు. దీంతో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు దర్యాప్తు చేపట్టారు.

నేడు విద్యుత్ మరమ్మతులు

పీర్జాదిగూడ, జనవరి16: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్, చెన్నారెడ్డి తోట 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు పీర్జాదిగూడ విద్యుత్ ఏఈ సత్యనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నారెడ్డి తోట, మానసనగర్, రాంచందర్‌సింగ్ కాలనీ, మల్లికార్జున్ నగర్, రాఘవేంద్ర నగర్‌కాలనీ ప్రాంతాలతో పాటు పీర్జాదిగూడ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో....గాయిత్రీనగర్, బాలాజీ నగర్, ఆదర్శనగర్, రామకృష్ణ నగర్, బీఎస్ఎన్ఎల్ కాలనీ, ఆర్టీసీ కాలనీ, తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

నల్లమందు పట్టివేత

జవహర్‌నగర్, జనవరి 16: నల్లమందు విక్రయిస్తున్న ఓ వ్యక్తిని జవహర్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ సీతారాం వివరాల ప్రకారం.. పోలీస్‌స్టేషన్ పరిధిలోని పద్మశాలి టౌన్‌షిప్‌లో అను మానాస్పదంగా తిరుగుతున్న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం ఫరూదాబాద్‌కు చెందిన మహ్మద్ రహీంను పోలీసులు పట్టుకుని తనిఖీ చేయగా నల్లమందు లభించింది. అతని నుంచి 44గ్రాముల నల్లమందును స్వాధీనం చేసుకున్నారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు..

వెంకటాపురంలో పతంగి ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

సంక్రాంతి పండుగ సందర్భంగా కాప్రా సర్కిల్‌లో ఇంటి ముందుకు వచ్చిన గంగిరెద్దును బాలుడికి చూపిస్తున్న తల్లి

కాప్రా, జనవరి 16: కాప్రా సర్కిల్‌లో మకర సంక్రాంతి, కనుమ పండుగల వేడుకలను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. పండుగను పురస్కరించుకొని ఇండ్ల ముందు గొబ్బెమ్మలు, నవధాన్యాలు, రంగు రంగుల ముగ్గులతో అలంకరించారు. ఉదయం వీధుల్లో గంగిరెద్దులతో సందడి చేశారు. ఉప్పల్, కాప్రా, ఏఎస్‌రావునగర్, చర్లపల్లి, హెచ్‌బీకాలనీ, మల్లాపూర్, నాచారం డివిజన్ల పరిధిలో ప్రజలు సంక్రాంతి వేడుకల్లో భాగంగా గాలిపటాలను ఎగురవేశారు. పిల్లలు, పెద్దలు, మహిళలు గాలిపటాలను ఎగురవేస్తూ, కేరింతలతో నృత్యాలు చేశారు.

కీసర మండలంలో..

కీసర, జనవరి 16: కీసర మండలంలో సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. పండుగ రోజు ప్రతి ఇంటి ముందు మహిళలు, యువతులు రంగురంగుల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. మండలంలోని ప్రతి గ్రామం, వీధుల ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. ఇంకా యువతతో పాటు విద్యార్థులు సహితం గాలి పటాలను పోటాపోటీగా ఎగురవేశారు.

ఘట్‌కేసర్, పోచారంలలో ..

ఘట్‌కేసర్, జనవరి 16 : ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీల్లోని ప్రజలు సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేయడంలో పోటీ పడ్డారు . ఆవు పేడతో తయారు చేసిన గొబ్బెమ్మలను పెట్టి నవ ధాన్యాలు పెట్టి పూజలు చేశారు. యువకులు రాత్రి వరకు పతంగులు ఎగురవేయడంలో బిజిబిజిగా గడిపారు. ఘట్‌కేసర్, పోచారం చైర్మన్‌లు పావనీ జంగయ్య యాదవ్, కొండల్‌రెడ్డిలు మున్సిపాలిటీల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

నాగారం, దమ్మాయిగూడలలో..

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 16 : నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలలో సంక్రాంతి, కనుమ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నాగారం, రాంపల్లి, దమ్మాయిగూడ, బండ్లగూడ, కుందన్‌పల్లి, రాజీవ్‌గృహకల్ప కాలనీల్లో ప్రజలు ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. యువత ఉత్సహంగా పతంగులను ఎగురవేశారు.

మల్కాజిగిరి నియోజకవర్గంలో..

మల్కాజిగిరి, జనవరి 16: మల్కాజిగిరి నియోజకవర్గంలో సంక్రాంతి పండుగ సంబురాలను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా వెంకటాపురంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పతంగులు ఎగురవేస్తూ యువకులను ఉత్సాహపరిచారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్ర జలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

నేరేడ్‌మెట్, జనవరి 16 : నేరేడ్‌మెట్ డివిజన్ ఆర్కేపురం, అంతయ్యకాలనీలలో సంక్రాంతి సంబురాలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా అంతయ్యకాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంగళవారం కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్ యాదవ్, చాకో, కుట్టి శ్రీనివాస్ యాదవ్, ఇందిర, ఏఆర్ఆర్ సాయి, రఘులు బహుమతులను అందించారు.

కుమ్మరుల ఉపాధి కల్పనకు కృషి..

కాప్రా, జనవరి 16 : కుమ్మరి కులస్తుల ఉపాధి కల్పన కోసం తగిన తోడ్పాటు అందజేస్తానని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. చర్లపల్లి కుమ్మరి సంఘం ప్రతినిధులు మంగళవారం మాజీ మేయర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందశేశారు. ఆయన మేయర్‌గా ఉన్న సమయంలో 2018లో చర్లపల్లి కుమ్మరి సంఘానికి కుండల తయారీ యూనిట్ నిమిత్తం ఐదు వేల చ.గజాల స్థలం కేటాయించారు. అయితే..కుమ్మరి సంఘం ప్రతినిధుల మధ్య విభేదాలు నెలకొనడంతో కుండల తయారీ యూనిట్ కార్యరూపం దాల్చలేదు. చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ చొరవతో చర్లపల్లి కుమ్మరి సంఘం ప్రతినిధులు మంగళవారం మాజీ మేయర్‌ను కలిశారు. మాజీ మేయర్ మాట్లాడుతూ.. కుండల తయారీ యూనిట్ ఏర్పాటుకు పూర్తి సహకారం అందజేస్తానని తెలిపారు. కుమ్మరి బాలరాజు, కుమ్మరి రవి, పెద్దపల్లి శ్రీను, రాజు, రాము, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

వృద్ధురాలిని చేరదీసి.. ఓల్డేజ్ హోంలో చేర్పించి..

నేరేడ్‌మెట్ ఆర్కేపురంలోని బ్రిడ్జి సమీపంలో భిక్షాటన చేసుకుంటున్న ఓ వృద్ధురాలు(60–70) స్థానిక బస్టాపులో పడుకుంటున్నది. గమనించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ జ్ఞానేశ్వర్.. ఈ విషయాన్ని నేరేడ్‌మెట్ సీఐ శివశంకర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన ఆ వృద్ధురాలని చేరదీసి.. మల్కాజిగిరి మిర్జాలగూడలోని ఓల్డేజ్ హోం నిర్వాహకులతో మాట్లాడి అక్కడ చేర్పించారు. దీంతో ఆమె ముఖంలో ఆనందం వెల్లివిరిసింది. – నేరేడ్‌మెట్, జనవరి 16

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DIST AT MEDCHAL
E.A.No. 1 OF 2023
IN
E.P.No. 39 OF 2022
IN
O.S.No. 1025 OF 1997
BETWEEN:
Kovuri Krishna Murthy (died per LR's) & Others
... Petitioners/DHR's
AND
Ramidi Raghava Reddy & Others
...Respondents/JDR's
NOTICE
To
1. Ramidi Sudhakar Reddy, S/o. Late Agam Reddy, Aged about 54 years, Occ: Pvt., Employee
2. Ramidi Gopal Reddy S/o. Late Agam Reddy, Aged about 49 years, Occ: Teacher. Both R/o. Nagishettypally Village, Shameerpet Mandal, Medchal -Malkajgiri Dist.
Please take notice that the above matter is posted to 02-02-2024 at 10:30 AM for your appearance through person or an advocate on the said date and time in the above court. If you failed to appear before the court on the said date and time the matter will be heard in your absence.
// BY ORDER OF THE COURT //
Sd/- G.N.REDDY, M.SADANANDAM
Advocates
3-4-663/13, Narayanguda, Hyderabad-29,
Mobile No. 9393004495

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DIST AT MEDCHAL
E.A. NO. 2 OF 2023
IN
.P. NO. 39 OF 2022
IN
O.S.NO. 1025 OF 1997
BETWEEN:
Kovuri Krishna Murthy (died per LR's) & others
...Petitioners / DHR's
AND
Ramidi Raghava Reddy & others
...Respondents/JDR's
NOTICE
To
1. Ramidi Sudhakar Reddy, S/o. Late Agam Reddy, Aged about 54 years, Occ: Pvt., Employee
2. Ramidi Gopal Reddy, S/o. Late Agam Reddy, Aged about 49 years, Occ: Teacher. Both R/o. Nagishettypally village, Shameerpet mandal,Medchal - Malkajgiri Dist.
Please take notice that the above matter is posted to 02-02-2024 at 10:30 AM for your appearance through person or an advocate on the said date and time in the above court. If you failed to appear before the court on the said date and time the matter will be heard in your absence.
By order of the court
Sd/- G.N.REDDY, M. SADANANDAM
Advocates
3-4-663/13, Narayanguda,
Hyderabad - 29
Mobile No. 9393004495

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DIST AT MEDCHAL
E.P.No. 39 OF 2022
IN
O.S.No. 1025 OF 1997
BETWEEN:
Kovuri Krishna Murthy (died per LR's) & Others
... Petitioners/DHR's
AND
Ramidi Raghava Reddy & Others
...Respondents/JDR's
NOTICE
To
1. Ramidi Sudhakar Reddy,
S/o. Late Agam Reddy,
Aged about 54 years,
Occ: Pvt., Employee
2. Ramidi Gopal Reddy
S/o. Late Agam Reddy,
Aged about 49 years, Occ: Teacher.
Both R/o. Nagishettypally Village, Shameerpet Mandal, Medchal -Malkajgiri Dist.
Please take notice that the above matter is posted to 02-02-2024 at 10:30 AM for your appearance through person or an advocate on the said date and time in the above court. If you failed to appear before the court on the said date and time the matter will be heard in your absence.
// BY ORDER OF THE COURT //
Sd/- G.N.REDDY, M.SADANANDAM
Advocates
3-4-663/13, Narayanguda, Hyderabad-29,
Mobile No. 9393004495